## 🍒🍒ప్రాచీన యుగం - భారతదేశం🍒🍒

పరిచయం : చరిత్ర అంటే గతంలో జరిగిపోయిన సంఘటనలను ఆధార పూర్వకంగా నమోదు చేయడమే. ఇలా నమోదు చేసి అధ్యయనం చేసే వాళ్ళను " చరిత్రకారులు " అని అంటారు.

## 💠💠ప్రాచీన భారతదేశం💠💠

### 🌲🌲భారతదేశ భౌగోళిక పరిస్థితుల ప్రభావం- భిన్నత్వంలో ఏకత్వం🌲🌲

చరిత్రకు గల ఆధారాలను గురించి తెలుసుకునే ముందు చరిత్రను మన దేశ భౌగోళిక పరిస్థితులు ఎంత ప్రభావితం చేశాయో తెలుసుకుందాం. . . .

భౌగోళిక పరిస్థితులు మానవ ఆకృతి, రూపురేఖలు, దినచర్యలు, సాంఘిక అభివృద్ధి, సంస్కృతి, నాగరికత వంటివాటిపై చాలా ప్రభావాన్ని చూపుతాయి. ఉదాహరణ : చలి ప్రాంతాల్లో నివసించే వారు సాధారణంగా " తెల్లగా " ఉంటారు. వేడి ప్రాంతాల్లో ఉండే వారు" నల్లగా" ఉంటారు.

భారతదేశం భౌగోళికంగా గొప్ప అమరిక గల దేశం .

Scanned with CamScanner

ఉత్తరాన హిమాలయాలు పెట్టని కోటగోడల్లాగా విదేశీ దండయాత్రల నుండి మన దేశాన్ని కాపాడుతున్నాయి . కులూ , కాశ్మీర్ లోయలు అందాలు చిందిస్తున్నాయి. కైబర్, బోలన్ కనుమలు పశ్చిమ ఆసియాతో వ్యాపార సంబంధాలను కొనసాగించడానికి అనుకూలించాయి . గంగా , సింధూ మైదానాల దగ్గర పెద్ద పెద్ద సామ్రాజ్యాలు స్థాపించబడి గొప్ప నాగరికతలకు నిలయమైనాయి. వింధ్యా పర్వతాలు భారతదేశాన్ని ఉత్తర భారతదేశం , దక్షిణ భారతదేశంగా విభజించాయి . రేవుపట్టణాల ద్వారా వ్యాపారంతో పాటు సంస్కృతి కూడా బదిలీ చేయబడింది . దక్కన్ పీఠభూమి ఖనిజ సంపదతో పాటు ఋతుపవనాలకు అనుకూలించగా , తూర్పు , పశ్చిమ కనుమల , తీర ప్రాంతాలు అనేక పట్టణాలకు నెలవుగా మారాయి .

## భిన్నత్వంలో ఏకత్వం

భౌగోళికంగా ఎన్నో వైవిధ్యాలున్నా, ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని మతాలున్నా అంతర్గతంగా మనమంతా జాతి, భారతీయులం అనే భావన, ఐక్యత భారతదేశంలో దృఢంగా ఉంది. ఇంద్రధనస్సులోని ఏడు

Scanned with CamScanner

రంగుల లాగా, సంగీతంలో సప్తస్వరాలు లాగా మనమంతా భారతీయులం అనే భావన మనలో స్థిరంగా ఉంది. దీన్నే మనం "భిన్నత్వంలో ఏకత్వం" అని అంటున్నాం.

"నీవు బ్రతుకు, అలాగే ఎదుటివారిని బ్రతకనివ్వు" అనేది భారతీయ సంస్కృతి. జాతి మత భాషా భేదాలు మర్చిపోయి ఐకమత్యంతో ఉన్నప్పుడు గొప్ప అభివృద్ధిని సాధించామని మన దేశ చరిత్ర చెప్తుంది. ఐక్యత లోపించినప్పుడు అభివృద్ధి కూడా లోపిస్తుంది కాబట్టి మనం ఇవి అన్నీ మర్చిపోయి ఐక్యంగా ఉండి భారత జాతిని ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధి సాధించాల్సి ఉంది.

## 💐💐భారతదేశ చరిత్రకు గల ఆధారాలు, లక్షణాలు💐💐

చరిత్రకు గల ఆధారాలు రెండు రకాలు. అవి

🌱. పురావస్తుఆధారాలు

🌱. వాఙ్మయఆధారాలు

Scanned with CamScanner

**భారతదేశ చరిత్రకు గల ఆధారాలు**

- **పురావస్తు ఆధారాలు**
  - **కట్టడాలు** (ఉదా :) నాగార్జున కొండ, అమరావతి, హరప్పా, మొహంజొదారో
  - **వస్తువులు** (ఉదా :) కుండలు, వంటపాత్రలు, నగలు, దుస్తులు, ఆటవస్తువులు
  - **నాణేలు** (ఉదా :) కుషాణులు, గుప్తుల కాలంనాటి నాణేలు
  - **శాసనాలు** (ఉదా :) (శిలా, రాగి) అశోకుడు, సముద్రగుప్తుడు, రెండవ పులకేశి, గణపతిదేవుడు, కనిష్కుడు, శాతకర్ణి, హర్షుడు మున్నగువారు వేయించినవి.
- **వాఙ్మయ ఆధారాలు**
  - **మతగ్రంథాలు** వేదాలు, రామాయణం, మహాభారతం, ఉపనిషత్తులు, బౌద్ధమత త్రిపీటికలు
  - **యాత్రీకుల లేదా రాయబారుల లేదా ఆస్థాన పండితుల రచనలు** మెగస్తనీసు ఇండిక, ఫాహియాన్ హ్యుయాన్‌త్సాంగ్ రచనలు, బాణుని హర్ష చరిత్రలు, కల్హణుని రాజతరంగిణి

## 🍎🍎 పురావస్తు ఆధారాలు 🍎🍎

**కట్టడాలు** : త్రవ్వకాలలో బయల్పడిన కట్టడాలు, పరికరాలు, వస్తువులు అన్నీ కూడా ఆ

Scanned with CamScanner

స్థలంలో ఒకప్పుడు ఉన్న నాగరికతను గురించి తెలుపుతాయి. వీటిని బట్టి అప్పటి జీవన విధానాలు గురించి తెలుసుకోవచ్చు.

**వస్తువులు** : పాత్రలు, పనిముట్లు, కుండలు, దండలు వంటి వస్తువులు అప్పటి జీవనశైలిని తెలుపుతాయి. కంచు, ఇత్తడి, స్టీలు నుండి ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకానికి వచ్చాయి.

**నాణేలు** : కుషాణురాజులు వెండి నాణేలను, గుప్త రాజులు బంగారు నాణేలను, మహమ్మద్ - బీన్ తుగ్లక్ రాగి నాణేలను, ముద్రించారు. ఆ నాణేలపై అవి ముద్రించబడిన సంవత్సరం ఉంటుంది కాబట్టి అవి ఏ కాలము నాటివో తెలుస్తుంది. అంతేకాకుండా కొన్ని విదేశీ నాణేలు దొరకడం వల్ల ఆ కాలంలోని విదేశీ వాణిజ్య సంబంధాలు తెలుస్తాయి. నాణేలు తయారైన లోహాలు మరియు వాటి విలువను బట్టి అప్పటి ఆర్థిక పరిస్థితిని గురించి కూడా తెలుస్తుంది.

**శాసనాలు** : ప్రాచీన కాలంలో రాజులు

Scanned with CamScanner

తాము తలపెట్టిన కార్యాలను గురించి శిలల మీద, రాగిరేకుల మీద, వెండి రేకుల మీద శాసనాలు గా రాసి పెట్టారు. భారతదేశంలో మొట్టమొదటిగా లభించిన శాసనాలు ఆశోకుని శిలాశాసనాలు.





నవీన శిలాయుగము నాటి పనిముట్లు





## వాఙ్మయఆధారాలు

గ్రంథ రూపంలో ఉండే ఆధారాలనే వాఙ్మయ ఆధారాలని అంటారు . పూర్వం చెట్ల ఆకుల మీద ,


Scanned with CamScanner

బెరడుల మీద తమ తమ సందేశాలను రాజులు , యాత్రీకులు , రాయబారులు రాసి పంపేవారు . తరువాత బంకమట్టి ,రాగిరేకులపై , రాతి శిలలపై రాసేవారు . తాటి ఆకులపై ఘంటాలతో రాసే గ్రంథాలను ' తాళపత్ర గ్రంథాలు ' అని అంటారు . తరువాత కాగితాలపై రాసేవారు . నేడు వీటిని కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నారు . గొప్ప వ్యక్తులు చేసిన పనులను ఇతిహాసాలు తెలుపుతాయి . ప్రతి దేశానికి ఇతిహాసాలు ఉంటాయి . మన దేశానికి రామాయణ , మహాభారతాలు ఇతిహాసాలు . వాల్మీకి రామాయణాన్ని ఆది కావ్యంగా పరిగణిస్తారు . ఆదర్శ పురుషుడు , ఆదర్శ పుత్రుడు , ఆదర్శ భార్య , ఆదర్శ సోదరుడు , ఆదర్శ పరిపాలకుడు గురించి రామాయణం తెలుపుతుంది . ధర్మానికి , అధర్మానికి మధ్య జరిగిన సంఘర్షణను మహాభారతం తెలుపుతుంది . చివరకు ధర్మమే జయిస్తుందనే సందేశాన్ని ఇస్తుంది . ఈ కావ్యాలు ఆ కాలంనాటి సాంస్కృతిక , సామాజిక , ఆర్థిక , రాజకీయ , ఆధ్యాత్మిక జీవన

Scanned with CamScanner

విధానాలను గురించి తెలిపేవి . విదేశీ యాత్రికులు , రాయబారులు , పండితులు వంటివారు సందర్శనార్థం వచ్చి తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ గ్రంథాలు రాస్తారు . వీటివల్ల కూడా ఆనాటి స్థితిగతులు మనకు తెలుస్తాయి .




## పూర్వ పరిస్థితుల అధ్యయనం

చరిత్రను *రెండు* యుగాలుగా చెప్పవచ్చు. అవి

1. చరిత్రక పూర్వ యుగం 2. చారిత్రక యుగం

## చరిత్రక పూర్వ యుగం

దీనికి లిఖితపూర్వక ఆధారాలు లేవు ఆదిమానవుని పరిణామ క్రమ విధానం నుండి

Scanned with CamScanner

రాతియుగం వచ్చే వరకు అని చెప్పవచ్చు.

## 🍒🍒ప్రాచీన శిలాయుగం🍒🍒

చరిత్ర పూర్వ యుగం లో మానవుడు అనాగరికుడు. ఈ యుగాన్ని శిలాయుగం అని పిలుస్తారు. మానవుడు రూపొందించిన పనిముట్లు శిలలతో చేయడంవల్ల ఈ యుగాన్ని శిలాయుగం అని పిలిచారు. ఈ యుగం దాదాపు 2,50,000 సంవత్సరాలు జరిగింది. ఈ కాలంలో మానవుడు మృగప్రాయుడై ఉండేవాడు. ఆహార సేకరణ మాత్రమే తెలుసు. గృహ లలో నివసించేవాడు. ఈ యుగాన్నే ప్రాచీన శిలాయుగం అని కూడా అంటారు.


## 🍒🍒నవీన శిలాయుగం🍒🍒

క్రీ. పూ . 10,000 సంవత్సరాల నుండి మానవుడి జీవన విధానంలో మార్పు వచ్చింది . నిప్పు ఉపయోగాన్ని కనుక్కున్నాడు. ఆహారం వండి తినడం నేర్చుకున్నాడు . పశువుల పెంపకాన్ని

Scanned with CamScanner

భూమి దున్ని ధాన్యం పండించడాన్ని నేర్చుకున్నాడు. ఇళ్ళు నిర్మించుకున్నాడు . చనిపోయిన పూర్వీకులను , జంతువులను పూజించాడు . శిలలలో చేసినప్పటికీ పనిముట్లను పదునుగా తయారు చేయడం నేర్చుకున్నాడు . కుండల మీద రంగులలో చిత్రాలు వేశాడు . అందుకే ఈ యుగాన్ని నవీన శిలాయుగం అన్నారు . ఈ యుగం 5000 ఏళ్ళు కొనసాగింది .





ప్రాచీన శిలాయుగ పనిముట్లు



నవీన శిలాయుగ పనిముట్లు

Scanned with CamScanner

## 💐 చారిత్రక యుగం💐

దీనికి లిఖితపూర్వక ఆధారాలు ఉన్నాయి.

## 🍒🍒కాంస్య యుగం🍒🍒

మానవుడు ఉపయోగించిన తొలి లోహము రాగి . రాగిని తగరంతో కలిపి కంచు అనే మిశ్రమ లోహం తయారు చేయడం వలన దీనికి "కాంస్య యుగం" అనే పేరు వచ్చింది . క్రమేణా పనిముట్లు , ఆయుధాల తయారీలో రాగి ,కంచు లోహాలు ఉపయోగించడం మొదలైనది. ప్రజలు కాల్చిన ఇటుకల కట్టడాలు నిర్మించారు . మొదటిసారిగా ఈ యుగంలో నదిలోయలలో పట్టణ నాగరికతలు విలసిల్లాయి . మెసపుటేమియా , ఈజిప్టు , చైనా , భారతదేశంలో సింధు నాగరికతలు ఇందు ముఖ్యమైనవి .

## 🌷🌷లోహయుగ నాగరికత / సింధూ నాగరికత ప్రాముఖ్యం🌷🌷

Scanned with CamScanner

భారతదేశంలో లోహయుగానికి చెందిన మొదటి నాగరికత సింధూలోయ నాగరికత . రాగి , కంచు లోహాలను వాడకంలోకి తెచ్చినందున ఈ యుగానికి "లోహయుగం" అని పేరు వచ్చింది . 1920 ప్రాంతాల్లో త్రవ్వకాలలో బయల్పడిన సింధూ నాగరికత మన దేశ చరిత్రను కొన్ని వేల సంవత్సరాలు వెనక్కి నెట్టింది . ఒక అద్భుతమైన , ఎంతో అభివృద్ధి చెందిన నాగరికత బయల్పడింది . ఇది సింధూ లోయలో మొహంజొదారో అనే ప్రాంతంలో , పంజాబులోని హరప్పా అనే ప్రాంతంలో బయల్పడింది.

సింధూ లోయ ప్రాంతంలో బయల్పడిన నాగరికత కాబట్టి దీన్ని సింధూ నాగరికత అని *సింధూ సరస్వతి నాగరికత* అని అన్నారు.

సింధు నాగరికత ప్రజల లిపి "బొమ్మలలిపి" వీరు కుడి నుండి ఎడమకు మళ్ళీ ఎడమ నుండి కుడికి రాసేవారు ఇలా రాయడాన్ని "సర్పలేఖనం" అని పిలిచారు. సింధూ నాగరికత పట్టణ నాగరికత . వీధులన్నీ కూడ ఉత్తర , దక్షిణాలుగా ఉండేవి .

Scanned with CamScanner

భూగర్భ మురుగునీటి పథకం సింధూ ప్రజల నగర నిర్మాణ కౌశలానికి ఒక నిదర్శనం.

**ఇళ్ళు** : ఇళ్ళు చక్కటి వరుసల్లో పేర్చినట్లుగా ఉండేవి . రెండతస్తుల భవనాలు , సాధారణ ఇళ్ళు ఉండేవి . ప్రతి ఇంటికి బావి ఉండేది . కాల్చిన ఇటుకలతోనే ఇళ్ళు కట్టేవారు .

**మహాస్నానవాటిక** : మొహంజొదారోలో మహాస్నానవాటిక అనే పెద్ద కొలను ఉండేది . మతపరమైన ఉత్సవాల సందర్భంగా సామూహిక స్నానాలు చేయడానికి వీటిని ఉపయోగించేవారు .

**పంటలు-ఆహారం** : సింధూ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం . గోధుమలు , యవలు ( బార్లీ ) , పత్తి పండించేవారు . చేపలు పట్టేవారు . జంతువులను వేటాడేవారు .

**దుస్తులు** : ఉన్నితో , పత్తితో చేసిన దుస్తులు ధరించేవారు . మగవారు పంచె కట్టి ,

Scanned with CamScanner

మెడ చుట్టూ కండువా లాంటి వస్త్రాన్ని ధరించేవారు . మగవారు గడ్డాలు , జుట్టు పెంచేవారు . ఆడవారు జడలు అల్లేవారు . ముడులు వేసేవారు . పెదవులకు రంగులు వేసేవారు . దంతపు దువ్వెనలు వాడేవారు . బంగారు , వెండి , పూసలు , రాళ్ళతో చేసిన నగలు పెట్టుకునేవారు .

💃💃**వినోదాలు**💃💃 : నాట్యము , చదరంగము , కోడిపందేలు , సంగీతము వీరి వినోదాలు . తోలుబొమ్మలాట వీరికి తెలుసు .

💎💎**వృత్తులు**💎💎: కుమ్మరి , వడ్రంగి , కంసాలి , రాయికోత వంటి వృత్తులు ఉండేవి .

🐍🌳**మతం**🌳🐍 : వీరు అమ్మతల్లిని అంటే శక్తిని పూజించేవారు . శివుడిని పశుపతి మరియు లింగ రూపంలో పూజించేవారు . చెట్లను , సర్పాలను , నీటిని కూడ పూజించేవారు .

🌸🌸**వ్యాపారం**🌸🌸: ఆఫ్ఘనిస్తాన్ , ఇరాన్ ,

Scanned with CamScanner

ఈజిప్టు మొదలైన దేశాలతో ఓడల ద్వారా వ్యాపారం చేసేవారు . కొలతలు , తూనికలు చక్కగా పాటించేవారు .

సింధూ నాగరికత అంతరించిపోవడానికి కారణాలు తెలియకున్నా వరదలు , వ్యాధులు, దండయాత్రల వల్ల ఈ నాగరికత అంతరించి ఉంటుందని చరిత్రకారులు భావిస్తున్నారు .

## 🌱🌱సింధులోయ నాగరికత విశిష్టత🌱🌱

💎. సింధులోయ నాగరికత ప్రపంచంలోని ప్రాచీన నాగరికతలలో చాలా విశిష్టమైనది . సమకాలీన ఈజిప్టు , సుమేరియా నాగరికతల కంటే చాలా అభివృద్ధి చెందినది .

💎. విదేశీయులు రాకముందు భారతదేశానికి నాగరికతే లేదనేవాళ్ళ నోళ్ళు మూయించింది .

💎.వారి పట్టణ నిర్మాణము , పట్టణ పరిపాలన అద్భుతంగా ఉన్నాయి . ఈ నాటికి కూడ అంత బాగా ఉన్న పట్టణాలను చండీఘడ్ లో తప్ప

Scanned with CamScanner

భారతదేశంలో ఇంకెక్కడ చూడలేము .

💎. ఈనాటి చాలా పట్టణాలలోని మురుగునీటి పారుదల కంటె వారి వ్యవస్థ ఇంకా బాగుండేదని మనం ఖచ్చితంగా చెప్పవచ్చు .

💎. ఆపదలలో , కరువులలో ఉపయోగించుకోవడానికి నిర్మించిన మహాధాన్యాగారమును నేటి మన భారత ఆహార సంస్థతో ( ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ) పోల్చవచ్చు .

💎. కాల్చిన ఇటుకలతో కట్టిన , అంతస్తులతో కూడిన ఇండ్లు ఆనాటి సమకాలీన నాగరికతల కంటె చాలా అభివృద్ధి చెందిన సాంకేతికతగా భావించవచ్చు .

💎. నాట్యం చేస్తున్న బాలిక , మట్టి పాత్రలపై ఉన్న కళాత్మకత గొప్పది .

## 💠వేదాలు - వేద కాలం నాగరికత💠

వేదము అనగా జ్ఞానం అని అర్థం. వేదాలు

Scanned with CamScanner

భారతీయులకు చాలా పవిత్రమైన గ్రంథాలు. అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిలో ఉన్న సాధకుని నుండి వెలువడిన సార్వజనీన సత్యాలు. ఐక్యరాజ్యసమితి కూడా వేదాలకు ప్రాచీన హోదాను కల్పించింది.

వేదాలు " నాలుగు " అవి: 🌺. ఋగ్వేదం🌺. యజుర్వేదం🌺. సామవేదం🌺. అధర్వణ వేదం.

## 💐💐 ఆర్యుల రాక గురించి విభిన్న సిద్ధాంతాలు 💐💐

ఆర్యుల రాక గురించి విభిన్న సిద్ధాంతాలున్నాయి . చరిత్రకారులు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు . 🍑. ఆర్యులు విదేశాల నుండి వలస వచ్చారని ఒక వాదం .

🍑. ఆర్య అన్నది జాతివాచకం కాదని , ఇది కేవలం గౌరవవాచకమని , ఆర్యుల దండయాత్ర అనేది ఒక అభూతకల్పన అని ఇంకొక వాదం .

🍑. వేదాలలో ఇతర దేశాల గురించిన ప్రస్తావన

గాని , వర్ణన గాని ఎక్కడా లేవని , వారు బయట నుండి వచ్చివుంటే వాటి ప్రస్తావించే ఉండేవారని , కాబట్టి వారు భారతీయులేనని , ఎక్కడ నుండి వలస రాలేదని మరొక వాదం .

**వేద కాలంను రెండు భాగాలు గా చెప్పవచ్చు.**

*1. తొలి వేద కాలం ( 1750 BC to 1000 BC )*

*2. మలి వేద కాలం ( 1000 BC to 600 BC )*

## తొలివేద కాలం నాగరికత

ఋగ్వేద కాలంలో విలసిల్లిన నాగరికత కనుక దీనిని "తొలివేద నాగరికత" అని పిలుస్తారు. వీరి భాష సంస్కృతం. హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలు సంస్కృతం నుండే పుట్టాయి అందువల్ల వీటిని "ఆర్యభాషలు" అని పిలుస్తారు. ఆర్యులది గ్రామీణ నాగరికత. కొన్ని కుటుంబాలు కలిసి ఒక "గ్రామంగా" ఏర్పడేవి. కొన్ని గ్రామాలు కలిసి ఒక "వంశంగా" ఏర్పడ్డాయి. అనేక వంశాలు కలిసి ఒక "తెగ" లేదా "జన" గా ఏర్పడేవి. రాజు

Scanned with CamScanner

సర్వాధికారి. రాజుకు సహాయపడటానికి సేనాని, పురోహితులు వంటి ఉద్యోగులు ఉండేవారు. ఆ కాలంలో సభ, సమితి అనే రెండు సభలు ఉండేవి. తొలివేద కాలంలోనే ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రారంభమైంది. అందరికీ ప్రయోజనం ఉందని భావించినప్పుడు మాత్రమే ప్రజలు తెగ పెద్దతో సహకరిస్తారు.

**ప్రధానవృత్తులు** : పశుపోషణ, వ్యవసాయం. జీవిత అవసరాలు తీర్చడానికి కుమ్మరి, వడ్రంగి, సాలే, చర్మకారుడు, రథకారుడు మొదలైన వృత్తులుండేవి.

**కుటుంబం** : ఆర్య కుటుంబంలో సభ్యులు ఎక్కువ. తండ్రి కుటుంబానికి పెద్ద. స్త్రీలకు మంచి గౌరవం ఉండేది. స్వయంవరం ద్వారా స్త్రీలు తమ భర్తలను ఎన్నుకునేవారు. బాల్యవివాహాలు ఉండేవికావు..

**పంటలు-ఆహారం** : గోధుమలు, బార్లీ, కూరగాయలు పండించేవారు. పాలు, మాంసం

సర్వాధికారి. రాజుకు సహాయపడటానికి సేనాని, పురోహితులు వంటి ఉద్యోగులు ఉండేవారు. ఆ కాలంలో సభ, సమితి అనే రెండు సభలు ఉండేవి. తొలివేద కాలంలోనే ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రారంభమైంది. అందరికీ ప్రయోజనం ఉందని భావించినప్పుడు మాత్రమే ప్రజలు తెగ పెద్దతో సహకరిస్తారు.

**ప్రధానవృత్తులు** : పశుపోషణ, వ్యవసాయం. జీవిత అవసరాలు తీర్చడానికి కుమ్మరి, వడ్రంగి, సాలే, చర్మకారుడు, రథకారుడు మొదలైన వృత్తులుండేవి.

**కుటుంబం** : ఆర్య కుటుంబంలో సభ్యులు ఎక్కువ. తండ్రి కుటుంబానికి పెద్ద. స్త్రీలకు మంచి గౌరవం ఉండేది. స్వయంవరం ద్వారా స్త్రీలు తమ భర్తలను ఎన్నుకునేవారు. బాల్యవివాహాలు ఉండేవికావు..

**పంటలు-ఆహారం** : గోధుమలు, బార్లీ, కూరగాయలు పండించేవారు. పాలు, మాంసం

Scanned with CamScanner

కూడా వాడేవారు. సోమ,సుర అనే పానీయాలను సేవించేవారు.

**దుస్తులు** : వస, అదివసలను ధరించేవారు స్త్రీలు నూలు, పట్టు, ఉన్ని వస్త్రాలను ధరించేవారు.

**వినోదం** : సంగీతం, నృత్యం, పాచికలతో జూదం, వేట, రథపు పందాలు వారి వినోదాలు.

**మతం** : వీరు భగవంతుడు ఒక్కడే అని నమ్మేవారు. ఆర్యులు ప్రకృతి దేవతలను పూజించేవారు.

**వర్ణ వ్యవస్థ** : ఆర్యులలో మొదట బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు అనే మూడు తరగతులు మాత్రమే ఉండేవి. తర్వాత సూద్రులు అనే నాల్గవ వర్ణం కూడా చేర్చడం జరిగింది. వర్ణవ్యవస్థ ఉన్నప్పటికీ తేడాలు లేవు.

**వర్తకము** : వస్తు మార్పిడి పద్ధతి ద్వారా జరిగేది. పశ్చిమాసియా, ఈజిప్టులతో వర్తక వ్యాపారం చేసేవారు. స్థానిక అవసరాలు

Scanned with CamScanner

కొనుగోలుకు "నిష్కా" అనే నాణాలను వాడేవారు.

## 🌳🌳మలివేద నాగరికత🌳🌳

ఆర్యుల కాలంలో ఉన్న కొన్ని" జన" కలిసి జనపదాలుగా మారి, క్రీ.పూ 6శతాబ్దం నాటికి "మహాజనపదాలు" గా మారాయి. దీనిని ఇతిహాస కాలం అని కూడా అంటారు. ఈ కాలంలోనే రామాయణ, మహాభారతం వంటి గొప్ప ఇతిహాసాలు వ్రాయబడ్డాయి. వేదాల చివరి కాలంలో ఈ మహాజనపదాలు ఏర్పడినందున్న ఈనాగరికతను మలివేద కాల నాగరికత అన్నారు. 16 మహా జనపదాలు : మగధ, వజ్జి, కాశీ, వత్స, మల్ల, కోసల, చేదీ, పాంచాల, అవంతి, శూరసేన, మత్స, కురు, గాంధార, కాంభోజ.

🌷**ప్రధాన వృత్తులు**🌷: వ్యవసాయం ప్రధాన వృత్తి. ఇనుప పనిముట్లను వ్యవసాయంలో వాడేవారు. బార్లీ, గోధుమ, బియ్యం, పప్పులు పండించేవారు. వడ్రంగి, కుమ్మరి, నేత పని వాళ్ళు ఉండేవారు.

Scanned with CamScanner

**రాజకీయవ్యవస్థ** : రాజరికమువంశపారంపర్యంగా వచ్చేది. రాజ్యాన్ని విస్తరించడం కోసం తరచూ యుద్ధాలు చేసేవాళ్ళు. రాజుల శాంతిభద్రతలనుపర్యవేక్షించేవారు. యజ్ఞాలు, యాగాలుచేసేవాళ్లు. ఉదాహరణ : అశ్వమేధ యాగం, రాజసూయ యాగం, వాజపేయ యాగం.

## సాంఘిక జీవనం

వృత్తుల వారీగా కుల వ్యవస్థ ఏర్పడింది. ఒక వ్యక్తి జీవితం నాలుగు దశలుగా నిర్ణయించబడింది. అవి

. బ్రహ్మచర్య . గృహస్థ . వానప్రస్థ

. సన్యాస అని విభజించబడింది. ఆడవారి ప్రాధాన్యత తగ్గింది. గురుకులాలు ఉండేవి.

తత్త్వశాస్త్రం , వైద్యశాస్త్రం , ఖగోళశాస్త్రం , తార్కిక భావనలు , లెక్కలు , నీతిశాస్త్రాలను బోధించేవారు . విద్యార్థులు చాలా వినయ విధేయతలు కలిగి ఉపాధ్యాయులను ఎంతగానో

Scanned with CamScanner

గౌరవించేవారు . వేదాలలో నిక్షిప్తమైన గణిత , ఖగోళ , వైద్య భావనలను తెలుసుకోవడం కోసం జర్మనీ , అమెరికా మొదలగు ప్రపంచంలోని ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలలోని విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు జరుగుతున్నాయి .

**ఆర్థిక జీవనము** : నిష్క,స్వర్ణ మరియు శతమాన వంటి బంగారు నాణేలు చెలామణిలో ఉండేవి . బాబిలోనియా వంటి దేశాలకు వైద్య మూలికలు , మందులు , బట్టలు వంటివి ఎగుమతి చేసేవారు . వినోదాలు చదరంగం , రథపు పందాలు ఉండేవి . దుస్తులు ఊలు మరియు నూలు వస్త్రాలను వాడేవారు . బంగారు , వెండి నగలు ధరించేవారు . ఇనుము , రాగి , తగరం వాడేవారు .

**మతము** : ప్రజాపతి , పశుపతి , విష్ణు వంటి దేవుళ్ళను కొలిచేవారు . కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవారు . మోక్షం కలదని విశ్వసించేవారు . మలివేదకాల ఆరంభంలో కోసల , విదేహ , కురు

Scanned with CamScanner

వంటి రాజ్యాలు ప్రారంభంలోనికి వచ్చాయి. ఉపనిషత్తులు , అరణ్యకాలు అనే గ్రంథాలు కర్మకాండ కంటే జ్ఞానకాండకు ప్రాముఖ్యతనిచ్చాయి . ఉపనిషత్తులు వేదాలలోని సార్వజనీన సూత్రాలను తెలుపుతాయి . ఇవి ప్రపంచంలోని ఎంతోమంది మేధావులను , శాస్త్రవేత్తలను ప్రభావితం చేశాయి . " ఇతర మతాలతో పోలిస్తే హిందూమతంలో ఉన్న వైశిష్ట్యం ఏమంటే , ఇది తత్త్వశాస్త్రం , మతం రెండింటి సమ్మేళనం . " మాక్స్ ముల్లర్ "

## 💎💎భారతదేశ ప్రాచీన మతాలు💎💎

క్రీ.పూ 6 వ శతాబ్దం నాటికి వర్ణ వ్యవస్థ బలపడింది . యజ్ఞయాగాదుల ప్రారంభం పెరిగింది . ఇవన్నీ కొత్త మతాల ఆవిర్భావానికి దారితీసాయి , మహావీరుడు , గౌతమ బుద్ధుడు ఇద్దరూ క్షత్రియులే. వీరిద్దరూ పశుహింసను యజ్ఞయాగాదులను నిరసిస్తూ కొత్త మతాలైన జైన, బౌద్ధ మతాలను స్థాపించటం జరిగింది .

Scanned with CamScanner

## 🍎 జైనమతం 🍎 :

జైనమతాన్ని స్థాపించిన గురువు వర్ధమాన మహావీరుడు , వర్ధమాన మహావీరుడి అసలు పేరు మహావీరుడు . మహావీరుడు తన 30 వ ఏట సన్యాసిగా మారి సత్యాన్వేషణ కోసం 12 ఏళ్ళు కఠినమైన తపోనిష్ఠలాచరించి, తన 72 వ ఏట కైవల్యాన్ని పొందాడు . జైనమత గురువులను "తీర్థంకరులని" అంటారు . వీరు మొత్తం 24 మంది తీర్థంకరులున్నారు . మొదటి తీర్థంకరుడు ఋషభనాథుడుకాగా, చివరితీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు. "జిన" అంటే జయించుట ( మనసును జయించుట ) అని అర్థం .జిన అనే పదం నుండే జైన అనే పదం ఉద్భవించింది .

వర్ధమానుడు బోధించిన 5 ప్రధాన సూత్రాలను పంచ వ్రతాలు అంటారు . అవి - 1. సత్యము , 2. అహింస , 3, ఇతరుల ఆస్తిని అపహరించకుండుట , 4. అవసరానికి మించి ఆస్తి లేకుండుట , 5. బ్రహ్మచర్యము . జైన మతం

Scanned with CamScanner

భారతదేశంలో ఎక్కువమంది జనంలోనికి వెళ్ళలేకపోయింది . జైనులు ప్రాకృత మరియు తమిళ సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు . తమిళ వ్యాకరణాన్ని పావనంది మునివర్ అనే జైనుడు వ్రాశాడు . ప్రాకృతిక వ్యాకరణం మరియు నిఘంటువులను వ్రాశాడు . రాజస్థాన్ లో మౌంట్ అబూ పర్వతంపై దిల్ వాలా అనే జైన మందిరాన్ని నిర్మించారు . అజంతా , ఎల్లోరా వంటి గుహలలో శిల్పకళను పెంపొందించారు . శ్రావణబెళగోళలోని గోమతెశ్వర విగ్రహం వారి శిల్పకళకు నిదర్శనం .

**బౌద్ధ మతం** : గౌతముని అసలు పేరు సిద్ధార్థుడు . ఒకరోజు సిద్ధార్థుడు నగరంలోకి వెళ్ళినప్పుడు ఒక రోగిని , వృద్ధుని , మృతుని , సన్యాసిని చూస్తాడు . ప్రతి దశలోనూ దుఃఖం ఎందుకు వస్తోంది ? ఈ దుఃఖం కలగకుండా ఉండాలంటే ఏం చేయాలి ? అని ఆలోచించడం మొదలు పెట్టాడు . ప్రాపంచిక సుఖాలపై వైరాగ్యం ఏర్పడి ఇల్లు వదలి వెళ్ళి సత్యాన్వేషణకై ఎన్నో ప్రదేశాలు తిరిగాడు . చివరకు గయ వద్ద అశ్వత్థ

Scanned with CamScanner

వృక్షం ( రావిచెట్టు ) క్రింద కూర్చొని 12 సంవత్సరాలు తపస్సు చేయగా అతనికి జ్ఞానోదయమైంది .నాటి నుండి ఆ చెట్టును బోధివృక్షమని , గౌతముణి బుద్ధుడని పిలిచారు .బుద్ధుడు మొదటిసారిగా సారనాథ్ వద్ద ఐదుగురు శిష్యులకు తను తెలుసుకున్న జ్ఞానాన్ని బోధించాడు. బుద్ధుని బోధనలలో ప్రధామైనవి నాలుగు ఆర్తసత్యాలు అవి .

🌱. ప్రపంచం దుఃఖమయం ,

🌱.దుఃఖానికి కారణం కోరికలు ,

🌱. కోరికలను నిరోధించడం ద్వారా దుఃఖాన్ని పోగొట్టవచ్చు .

🌱. కోరికలను నిరోధించడానికి అష్టాంగ మార్గం ఉంది .

🍒**అష్టాంగ మార్గం**🍒 : 1 ) సరైన జ్ఞానం , 2 ) సరైన లక్ష్యం , 3 ) సరైన వాక్కు 4 ) సరైన క్రియ , 5 ) సరైన దృష్టి , 6 ) సరైన జీవనం ,

Scanned with CamScanner

7 ) సరైన ఆలోచన , 8 ) సరైన ధ్యానం .

బౌద్ధ సాహిత్యంలో వినయ , సుత్త , అభిదమ్మ అనే త్రిపీఠకాలు ప్రముఖమైనవి. జైన, బౌద్ధ మతాలకు రెండింటికీ చాలా పోలికలు ఉన్నాయి . రెండు మతాలు పశ్చాత్తాపం ద్వారా పవిత్రులుగా మారడం , కోరికలను నియంత్రించడం , ధ్యానం చేయడం అనే భావనలను సమర్థించాయి . ఇద్దరూ పరివ్రాజకులే . ఇద్దరు స్థిరనివాసం లేదు . సత్యాన్వేషణ కోసం దేశ సంచారం చేశారు . ఇద్దరు కూడా ఇతరులకు దుఃఖాన్ని కలుగజేస్తే మన పాపాలు పెరుగుతాయని బోధించారు . బౌద్ధమతం కూడా అనేక కట్టడాలను నిర్మించింది . ఉదా : అమరావతి , భట్టిప్రోలు స్తూపాలు , బౌద్ధ ఆరామాలు.

## 💎పారశీక గ్రీకు దండయాత్రలు - మౌర్య సామ్రాజ్యం💎

అలెగ్జాండర్ గ్రీసు దేశంలోని మాసిడోనియా అనే

Scanned with CamScanner

ప్రాంతానికి రాజు . క్రీ.పూ. 327 లో మాసిడోనియా నుండి బయలుదేరి పర్షియాను జయించి భారతదేశంలోకి అలెగ్జాండర్ ప్రవేశించాడు . మొదట కొన్ని వాయువ్య ప్రాంతాలను జయించి తక్షశిల వద్దకు రాగానే తక్షశిల రాజుగా ఉన్న అంభి అలెగ్జాండర్ ను ఎదిరించకుండానే లొంగిపోయాడు . కానీ జీలమ్ , చీనాబ్ నదుల మధ్య రాజ్యాన్ని పాలిస్తున్న ( పోరస్ ) పురుషోత్తముడు ధైర్యసాహసాలతో పోరాడాడు . ఆ సమయంలో మగధ రాజ్యాన్ని నంద రాజులు పాలిస్తుండేవారు . నంద రాజుల సైనిక బలాన్ని గురించి విన్న తరువాత అలెగ్జాండర్ మగధ పై దండెత్తాలనే ఆలోచనను విరమించుకున్నాడు . తన తిరుగు ప్రయాణంలో భారతీయులతో జరిగిన యుద్ధంలో గాయాల వల్ల క్రీ.పూ. 324 లో బాబిలోనియాలో మరణించాడు .

## 💠అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు💠

🍑. ఉత్తర భారతదేశంలోని చిన్న చిన్న

Scanned with CamScanner

రాజ్యాలన్నీరాజకీయంగా ఐకమత్యంతో కలిసిపోయాయి .

🍑. మొదటిసారిగా భారతదేశానికి , గ్రీకు దేశానికి వ్యాపార సంబంధాలు ఏర్పడ్డాయి .

🍑. భారతీయ సంస్కృతి గ్రీకు దేశానికి పరిచయమైంది .

## 🌷మౌర్య సామ్రాజ్య స్థాపన🌷 :

మగధ సామ్రాజ్యాన్ని నంద వంశపు రాజులు పాలించేవారు .నంద రాజుల్లో చివరి రాజైన ధననందుని ప్రజలు ఇష్టపడలేదు . ధననందుడు ప్రజాకంటకునిగా పరిణమించినాడు . అతని పాలన నుండి రాజ్యానికి , ప్రజలకు విముక్తి కలిగించడానికి మహాపండితుడైన చాణక్యుడు సంకల్పించాడు . చంద్రగుప్తునికి యుద్ధ విద్యలందు శిక్షణ ఇచ్చాడు . చంద్రగుప్తుడు చాణక్యుని సహాయంతో ధననందుని జయించి మగధ సింహాసనాన్ని అధిష్టించాడు . నాటి నుండి మగధ సామ్రాజ్యం మౌర్య సామ్రాజ్యంగా మారింది . 24 సంవత్సరాలు

Scanned with CamScanner

పాలించాడు . చంద్రగుప్త మౌర్యుని తరువాత బిందుసారుడు రాజైనాడు .బిందుసారుని తరువాత అశోకుడు చక్రవర్తియై 37 ఏళ్ళు పాలించాడు మొట్టమొదటగా శిలాశాసనాలు వేయించిన రాజు అశోకుడు .బిందుసారుడు అజీవకమతాన్ని, చంద్రగుప్తుడు జైనమతాన్ని అవలంబించారు. మౌర్యుల పాలన గురించి తెలుసుకోవడానికి కౌటిల్యుని-అర్థశాస్త్రము, మెగస్తనీ-ఇండికా, అశోకుని- శిలాశాసనాలు దోహదపడతాయి.

**కౌటిల్యుడు** : చంద్రగుప్తుని ముఖ్యమంత్రి చాణిక్యుడు. ఇతడిని కౌటిల్యుడు అని కూడా అంటారు. ఇతను అర్థశాస్త్రం అనే గొప్ప రాజకీయగ్రంథాన్ని రాశాడు. గుజరాత్ లో వ్యవసాయం కోసం, మంచినీటి కోసం సుదర్శనమనే అనే పెద్ద తటాకాన్ని తవ్వించాడు.

**మెగస్తనీస్** : చంద్రగుప్త మౌర్యుని కాలంలో మన దేశానికి వచ్చిన గ్రీకు రాయబారి మెగస్తనీస్. ఈయన "ఇండికా" అనే గ్రంథంలో

Scanned with CamScanner

అప్పటి మన దేశ పరిస్థితులను గురించి తెలిపాడు.

## అశోకుడు ఎందుకు యుద్ధాలు మానేశాడు ?

సామ్రాజ్య విస్తరణలో భాగంగా అశోకుడు కళింగ దేశంపై క్రీ.పూ .261 లో యుద్ధం చేశాడు . ఇదియే చరిత్రలో కళింగ యుద్ధంగా ప్రసిద్ధి చెందినది . అశోకుడు విజయం సాధించాడు కానీ ఈ యుద్ధంలో లక్షలమంది చంపబడ్డారు . దీన్ని చూసి అశోకుని మనసు వికలమై పోయింది . పశ్చాత్తాపంతో - కరిగిపోయి ఇక ఎప్పుడూ యుద్ధాలు చేయనని , శాంతి అహింసలతో కూడిన ధర్మంతో రాజ్యపాలన చేస్తానని ప్రకటించాడు . బౌద్ధమతంలో చేరాడు.

## శిలాశాసనాలు అంటే ఏమిటి?

శాంతి , అహింసలను , సత్ప్రవర్తనను బోధిస్తూ , ధర్మశాసనాలను రూపొందించి, ప్రజలు ఈ శాసనాలను చదివి అనుసరించడానికి వీలుగా వాటిని శిలలపై చెక్కించి ప్రముఖ స్థలాలలో నిలిపారు . వీటినే శిలాశాసనాలు అంటారు .

Scanned with CamScanner

## 🌱అశోకుడు ప్రజల కోసం ఏమిచేసాడు🌱

అశోకుడు ప్రజలను తన కన్నబిడ్డల వలె చూసుకున్నాడు . సుదర్శన తటాకం నుంచి సేద్యపు నీటికాలువలు త్రవ్వించాడు. మనుషులకు , జంతువులకు కూడా వైద్యశాలలు నిర్మించాడు . అహింసను ఆచరించడంలో ప్రజలకు ఆదర్శంగా ఉండాలని తాను మాంసాహారాన్ని మానివేశాడు .

## 🍒 స్తూపం అంటే ఏమిటి ? 🍒

బుద్ధుడు లేక అతని శిష్యుల అవశేషాలపై / ధాతువులపై అండాకారంగా నిర్మించిన కట్టడాన్ని స్తూపము అని అంటారు . అశోకుడు 84,000 స్తూపాలను , అనేక బౌద్ధవిహారాలను నిర్మించాడని బౌద్ధ గ్రంధాలు చెప్తున్నాయి . సారనాథ్ లోని అశోక స్తంభంపైన నాలుగు దిక్కులను చూస్తున్న నాలుగు చక్కని సింహ శిల్పాలనే భారత ప్రభుత్వం రాజ్య చిహ్నంగా గ్రహించింది . ఈ సింహాల క్రింద ధర్మానికి గుర్తుగా ధర్మచక్రం ఉంది . ఈ ధర్మచక్రాన్నే మన

Scanned with CamScanner

జాతీయ పతాకంలో చేర్చడం జరిగింది .

## అశోకునిబౌద్ధమతవ్యాప్తి

పాటలీపుత్రంలో బౌద్ధమత మహాసభ జరిపి దేశ విదేశాలకు బౌద్ధమత ప్రచారకులను పంపాడు . ఇందులో భాగంగానే తన కొడుకు మహేంద్రుడిని , కుమార్తె సంఘమిత్రను బౌద్ధమత ప్రచారకులుగా శ్రీలంకకు పంపాడు . అశోకుడు బౌద్ధుడైనప్పటికీ మత సామరస్యాన్ని ప్రబోధించాడు . అశోకుని కృషి ఫలితంగానే బౌద్ధమతం ప్రపంచ మతమైంది .

## మౌర్య సామ్రాజ్య పతనం

అశోకుడు యుద్ధాలు మానివేయడంతో విదేశీయుల దండయాత్రలు పెరిగాయి . సామంతరాజులు ఎదురుతిరగడం అంతఃకలహాలు మున్నగు కారణాల వల్ల మౌర్య సామ్రాజ్యం పతనమైంది . చివరి రాజైన బృహద్రథుని అతని సేనాధిపతి పుష్యమిత్ర శుంగుడు చంపడంతో మౌర్య సామ్రాజ్యం అంతమై , శుంగ వంశ పాలన ప్రారంభమైనది .

Scanned with CamScanner

## తరువాత మగధ రాజ్యాన్ని ఏయే రాజులు పాలించారు

మౌర్యుల తరువాత శుంగులు పాలించారు . శుంగుల తరువాత కాణ్వ వంశస్థులు పాలించారు . వీరి తరువాత ఆంధ్రులు దక్షిణాపథంలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు . వీరిలో శాతవాహనులు చాలా ముఖ్యులు . వింధ్య పర్వతాలు భారతదేశాన్ని ఉత్తర , దక్షిణ భాగాలుగా విభజించాయి . దక్షిణాన పచ్చటి పొలాలు , తీరప్రాంతంలోని ఓడరేవులు భారతదేశ చరిత్రలో ఎంతో ప్రముఖ పాత్ర వహించాయి . ఈ ఓడరేవుల ద్వారా అరేబియా , చైనా , ఈజిప్టులతో వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెందాయి .

## శాతవాహనులు ( క్రీ.పూ. 225 - క్రీ.శ. 220 )

శాతవాహనులలో శాతకర్ణి , పులుమావి , గౌతమీపుత్ర శాతకర్ణి , యజ్ఞశ్రీ శాతకర్ణి ముఖ్యులు . శాతకర్ణి , పులుమావి.

Scanned with CamScanner

గౌతమీపుత్ర శాతకర్ణి రాజ్య విస్తరణపై శ్రద్ధ చూపారు . హాలుడు సాహిత్యాన్ని , కళలను ఆదరించాడు .యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంలో విదేశీ వ్యాపారం బాగా అభివృద్ధి చెంది దేశం సంపన్నంగా ఉండేది .

🍎 మతం 🍎 : వీరుహిందూమతాన్ని ప్రోత్సహించారు . బౌద్ధమతాన్ని ఆదరించారు . చేతివృత్తులకు , చేతి పరిశ్రమలకు ప్రోత్సహం కల్పించారు . ధర్మశాస్త్రాలకనుగుణంగా పరిపాలన సాగించారు .

సాహిత్యము / కళలు : శాతవాహన రాజులు విద్యను , సాహిత్యాన్ని , కళలను పోషించారు . కవులు , పండితులు ప్రాకృత , సంస్కృత భాషలలో ప్రసిద్ధ గ్రంథాలను రచించారు . గుణాఢ్యుడు ' బృహత్కథ ' గ్రంథాన్ని , హాలుడు ' గాథాసప్తశతి ' అనే గ్రంథాన్ని వ్రాశారు . నాగార్జునాచార్యుడనే గొప్ప బౌద్ధ వేదాంతి సంస్కృతంలో బౌద్ధమతం మీద అనేక గ్రంథాలు

Scanned with CamScanner

రచించడమే కాకుండా, గుంటూరు జిల్లాలోని నాగార్జున కొండపై విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు . మహారాష్ట్రలోని నాసిక్ , కార్లే , కన్హరీ, భాజీ మున్నగుచోట్ల శిల్పాలతో కూడిన బౌద్ధవిహారాలు , చైత్యాలయాలు నిర్మించారు . ఆంధ్రప్రదేశ్ లో అనేక బౌద్ధ స్తూపాలు నిర్మించారు . యజ్ఞశ్రీ శాతకర్ణి సముద్రాల మీద తన అధికారాన్ని , విదేశీ వ్యాపారాన్ని సూచించే రెండు తెరచాపలు గల బొమ్మతో నాణేలు వేయించాడు . కర్షపన , సువర్ణ అనే నాణేలు చెలామణిలో ఉండేవి . శాతవాహనుల కాలంలో లో రోమన్ సామ్రాజ్యంతో వ్యాపారం బాగా కొనసాగింది . శాతవాహనుల రాజ్యం క్రీస్తు తరువాత 3 వ శతాబ్దం మొదట్లో అంతమైంది . వీరి తరువాత పాలించిన ఇక్ష్వాకులు తీర ఆంధ్రదేశాన్ని 100 ఏళ్ళు పాలించారు . వీరి రాజధాని విజయపురి . ఈ విజయపురిలోనే నేటి నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మించబడింది.

## పల్లవులు ( క్రీ.శ. 350 నుండి 800 )

Scanned with CamScanner

పల్లవులు శాతవాహనులకి సామంతులుగా ఉండి ఆంధ్రప్రదేశ్ , తమిళనాడులలో విస్తరించియున్న "తొండై" మండలంలో తమ రాజ్యాన్ని స్థాపించి దక్షిణ తీరప్రాంతాన్ని పాలించేవారు . వీరిలో సంహావిష్ణువు , మహేంద్రవర్మ , మొదటి నరసింహావర్మ మిక్కిలి గొప్పవారు . మహేంద్రవర్మ తరువాత అతని కుమారుడు మొదటి నరసింహావర్మ రాజ్యానికి వచ్చాడు . అతని బిరుదు మహామల్లుడు . ఇతడు మహామల్లపురం ( మహాబలిపురం ) అనే రేవుపట్టణాన్ని నిర్మించాడు . మహాబలిపురంలోని శిల్పాలు పల్లవుల శిల్పకళకు అద్దంపడతాయి . వల్లవులు శైవ , వైష్ణవ మతాలను ఆదరించారు . మహాబలిపురంలో సముద్ర తీరంలో శివునికి , కంచిలో కైలాసనాథ దేవాలయం , వైకుంఠ పెరుమాళ్ళ దేవాలయాలను నిర్మించారు . సంస్కృత భాషను , వేదవిద్యను బోధించడానికి పల్లవులు ' ఘటికాస్థానాలు ' అనే పేరుతో కంచిలో , ఇతర స్థలాలలో కళాశాలలు

Scanned with CamScanner

స్థాపించారు . వీరి కాలంలో హిందూ సంస్కృతి జావా , సుమత్ర మున్నగు తూర్పు ఇండియా దీవులకు వ్యాపించింది . చైనా బౌద్ధ యాత్రీకుడు హుయాన్‌త్సాంగ్ మొదటి నరసింహవర్మ కాలంలో కంచి నగరాన్ని సందర్శించాడు . చివరకు పల్లవులు చోళుల చేతిలో ఓడిపోయారు .

**సంగం యుగం ( క్రీ.పూ. 500 నుండి క్రీ.శ. 300 ) :** మౌర్య సామ్రాజ్యం వరకూ ఉన్న ఐక్య భారతదేశం మూడు భాగాలుగా మారిందని చెప్పవచ్చు . 1. ఉత్తర భారతదేశం , 2. దక్షిణాపథం , 3. ద్రావిడ దేశం . దక్షిణాపథాన్ని శాతవాహనులు , ఇక్ష్వాకులు , పల్లవులు పాలించారు . వీరి సామ్రాజ్యం వింధ్య పర్వతాలకు , తుంగభద్రా నదికి మధ్య విస్తరించి ఉండేది . తుంగభద్రా నది , కన్యాకుమారి అగ్రానికి మధ్య ఉన్న ప్రదేశాన్ని ద్రవిడదేశమని , తమిళదేశమని పిలుస్తారు . దీనిలో నేటి తమిళనాడు , కేరళ రాష్ట్రాలు ఉన్నాయి . తమిళదేశ చరిత్రలో క్రీ.శ. 1 ,

Scanned with CamScanner

2 , 3 శతాబ్దాలు ' సంగం యుగం ' అనే పేరుతో ప్రసిద్ధి చెందాయి . సంగం అనేది పాండ్యరాజ్యానికి రాజధాని అయిన మధురైలోని కవి పండిత పరిషత్తు .

## 🌷🌷చోళ రాజులు🌷🌷

చోళ రాజులలో కరికాలుడు గొప్పవాడు . పరాక్రమవంతుడు . చేర , పాండ్య రాజులను జయించి తమిళ సార్వభౌమత్వాన్ని స్థాపించాడు . ఒరయూరు పట్టణం వీరి రాజధాని . కావేరి పట్టణం ప్రముఖ ఓడరేవు . కావేరి నదికి ఆనకట్టలు కట్టించి , కాలువలు తవ్వించి , చోళ రాజ్యంలోని తంజావూరు ప్రాంతంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేశాడు. చోళ రాజులు పరిపాలనలో అనేక సంస్కరణలు చేశారు . గ్రామస్థాయి నుండి పరిపాలన వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. నేటి మన స్థానిక స్వపరిపాలనకు వీరి పరిపాలనే మూలమని చెప్పవచ్చు .

## 🌸🌸చేర రాజులు 🌸🌸

Scanned with CamScanner

కేరళ , కర్ణాటకలలోని కొంత భాగం కలిసి చేర రాజ్యంగా పిలువబడింది . చేర రాజులలో సెంగుత్తవాన్‌అనే రాజు ప్రసిద్ధుడు .

## పాండ్య రాజులు

ఇప్పటి మధురై , రామనాథపురం , తిరునల్వేలి జిల్లాలు పాండ్య రాజ్యంగా పిలువబడేది . పాండ్య రాజులలో నెడుంజెలియన్ అనే రాజు గొప్పవాడు . ఇతని రాజధాని మధురై. సంగం యుగంలోని రాజులందరూ తమిళ సాహిత్యాన్ని పోషించారు . ఈ కాలంలో తమిళ కవులు ఆ గ్రంథాలను , కావ్యాలను రచించారు . ఆడవాళ్ళు కూడా కవిత్వం వ్రాసేవారు . సంగం సారస్వతంలో ముఖ్య గ్రంథాలైన శిలప్పదికారం ' , ' మణిమేఖల ' వంటి వాని ద్వారా ఆనాటి పరిస్థితులు బాగా తెలుస్తున్నాయి . తమిళులకు రోమన్ సామ్రాజ్యంతో వ్యాపార సంబంధాలు ఉండేవి .

## చాళుక్యులు

Scanned with CamScanner

చాళుక్యులు కూడా దక్షిణాపథాన్ని పాలించిన రాజులలో ఒకరు . వీరి రాజధాని నేటి కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూరు జిల్లాలో ఉన్న బాదామి . అందుచే వీరిని పశ్చిమ చాళుక్యులు లేదా బాదామీ చాళుక్యులు అని పిలిచేవారు . బాదామీ చాళుక్యులలో మిక్కిలి గొప్పవాడు రెండవ పులకేశి . ఇతడు క్రీ.శ. 609 నుండి 642 వరకు పాలించాడు . రెండవ పులకేశి కాలంలో హుయాన్‌త్సాంగ్ చాళుక్య సామ్రాజ్యాన్ని దర్శించి , పులకేశిని మిక్కిలిగా పొగిడాడు . చాళుక్యులు శిల్ప , వాస్తు , చిత్రకళలను , దేవాలయాలను , దేవాలయ మంటపాలను నిర్మించారు .

## ఉత్తర భారతదేశ రాజులు - కనిష్కుడు , గుప్తులు, హర్షుడు

ఉత్తర భారతదేశాన్ని మౌర్యుల తరువాత కుషాణులు , గుప్తులు , హర్షుడు పరిపాలించారు .

### 🍎🍎కనిష్కుడు🍎🍎

క్రీ.శ. 78 నుండి క్రీ.శ. 120 వరకు పాలించాడు .

Scanned with CamScanner

ఉత్తర భారతదేశం అంతా తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు . చైనా చక్రవర్తిని జయించి దేవపుత్రుడు అనే బిరుదును ధరించాడు . వీరి రాజధాని పురుషపురం . కనిష్కుడు ఆస్థానంలో నాగార్జునాచార్యుడు మహాయానమనే కొత్త బౌద్ధమత శాఖను ప్రచారం చేసి అనేక గ్రంథాలు వ్రాశాడు .ఇతని ఆస్థాన వైద్యుడు చరకుడు ' చరకసంహిత ' అనే గొప్ప ఆయుర్వేద గంధాన్ని వ్రాశాడు . అశ్వగోషుడనే మహాకవి ' బుద్ధచరిత్ర ' అనే కావ్యం వ్రాశాడు . ఈ గ్రంథాలన్నీ సంస్కృత భాషలోనే ఉన్నాయి . ఆశోకుని వలెనే కనిష్కుడు కూడ ఒక పెద్ద బౌద్ధ మహాసభ జరిపి ప్రచారకులను పంపి మహాయాన బౌద్ధమతాన్ని చైనా వరకు వ్యాపింపజేసాడు . ఈ మహాసభను నాల్గవ బౌద్ధ సంగీతి అని పిలుస్తారు . అందువల్లనే కనిష్కుని రెండవ అశోకుడు ' అని పిలిచారు . కనిష్కుడు బౌద్ధుడైనప్పటికీ అన్ని మతాలను సమానంగా చూశాడు .కనిష్కుడు అనేక బౌద్ధ స్థూపాలను , విహారాలను నిర్మించాడు . ఇతని కాలంలో రోమన్

Scanned with CamScanner

రాజ్యంతో వ్యాపార వాణిజ్యాలు బాగా కొనసాగాయి .శిల్పకళలను , వాస్తుకళను ఆదరించాడు . కనిష్కుని కాలంలో శిల్పకళ ' గాంధార శిల్పకళ.

## ❖❖గుప్తులు - క్రీ.శ. 300-500❖❖

మౌర్య సామ్రాజ్యం తరువాత భారతదేశంలో మిక్కిలి ప్రసిద్ధి పొందిన సామ్రాజ్యం గుప్త సామ్రాజ్యం . గుప్త వంశాన్ని క్రీ . శ . 320 లో మొదటి చంద్రగుప్తుడు స్థాపించాడు . ఇతను క్రీ . శ . 320 నుండి 335 వరకు పాలించాడు . తన వంశం పేర గుప్త శకాన్ని స్థాపించాడు . గుప్త రాజుల్లో మిక్కిలి గొప్పవారు సముద్రగుప్తుడు , రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడు. గుప్తులు ఉత్తర భారతదేశాన్ని సుమారు 200 ఏళ్ళు పరిపాలించారు .

🌱**సముద్రగుప్తుడు**🌱 **:** మొదటి చంద్రగుప్తుని తరువాత అతని కుమారుడు సముద్రగుప్తుడు క్రీ.శ. 335 నుండి 380 వరకు పాలించాడు . సముద్రగుప్తుడు మిక్కిలి సమర్థుడు . విజేత .

Scanned with CamScanner

అతడు తన దిగ్విజయాల చేత గుప్త సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడు . ఇతడు ఉత్తర , దక్షిణ భారతదేశాలలో సాధించిన అనేక విజయాలను బట్టి ఇతనిని ఇండియన్ నెపోలియన్ అని పిలిచారు . ఇతడు స్వయంగా కవి , పండితుడు . సంగీతం , వీణ నేర్చినవాడు . ఇతనికి కవిరాజు అనే బిరుదు ఉంది .

## 💎రెండవచంద్రగుప్తవిక్రమాదిత్యుడు💎

సముద్రగుప్తుని తరువాత అతని కుమారుడు రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడు క్రీ.శ. 385 నుండి 414 వరకు రాజ్యాన్ని పాలించాడు . ఇతనికి *శకారి*, *విక్రమాదిత్యుడు* అనే బిరుదులు ఉన్నాయి . ఇతని ఆస్థానంలో నవరత్నాలనబడే తొమ్మిది మంది గొప్ప కవి , పండితులుండేవారు . వీరిలో కాళిదాసు కూడా ఒకరు . ఢిల్లీలో కుతుబ్మినార్ వద్ద ఇతని కాలంలో స్థాపించిన ఉక్కు విజయస్తంభం నేటికీ , చెక్కుచెదరకుండా ఉంది .

**🍑ఫాహియాన్🍑** : రెండవ చంద్రగుప్తుని

Scanned with CamScanner

కాలంలో చైనా బౌద్ధ యాత్రీకుడు ఫాహియాన్ భారతదేశాన్ని సందర్శించి క్రింది విషయాలను తెలిపాడు . గుప్తుల కాలంలో శాంతిభద్రతలు ఉండేవని , కఠిన శిక్షలు లేవని , ప్రజలు శాంతికాముకులని , వారు మద్యాన్ని , మాంసాన్ని ముట్టరని తెలిపాడు . గుప్తుల కాలంలో భారతదేశం రాజకీయంగా ప్రాముఖ్యం పొందింది . ప్రజలు సిరిసంపదలతో తులతూగుతూ ఉండేవారు . గుప్త రాజులు హిందూమతాన్ని ఆదరించి అభివృద్ధి చేశారు . శివునికి , విష్ణువునకు అనేక దేవాలయాలను నిర్మించారు . సంస్కృత భాషను పోషించారు . కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలము , మాళవికాగ్నిమిత్రము , విక్రమోర్వశీయము అనే మూడు నాటకాలను రచించారు . వరాహమిహిరుడు , ఆర్యభట్టు గణిత , ఖగోళ శాస్త్రాలలో గొప్ప గ్రంథాలు రచించారు . ఈ విధంగా సాహిత్యంలో , శాస్త్ర విజ్ఞానంలో , కళలలో మిక్కిలి అభివృద్ధి సాధించినందున భారతదేశ చరిత్రలో గుప్త యుగాన్ని '

Scanned with CamScanner

స్వర్ణయుగమని ' , కావ్యయుగమని పిలిచారు . హూణుల దండయాత్ర ఫలితంగా గుప్త సామ్రాజ్యం క్రీ . శ . 6 వ శతాబ్దం నాటికి పతనమైపోయింది .

## 💎💎 హర్ష చక్రవర్తి💎💎

గుప్తులు పతనమైన వంద సంవత్సరాల తరువాత హర్షుడు ( క్రీ.శ. 606 నుండి 647 వరకు ) స్థానేశ్వరం , కనోజ్ రాజ్యాలకు పాలకుడైనాడు . గుప్తుల తరువాత ఉత్తర భారతదేశాన్ని పాలించిన రాజులలో హర్ష చక్రవర్తి మిక్కిలి గొప్పవాడు . హర్షుడు స్వయంగా కవి , నాటకకర్త , హర్షుని ఆస్థానంలో ఉన్న గొప్ప పండితులలో బాణుడు ప్రసిద్ధుడు . బాణుడు హర్షచరిత్ర , కాదంబరి అనే గొప్ప గ్రంథాలను సంస్కృతంలో రచించాడు . హర్షుని కాలంలో బీహారులోని నలందా విశ్వవిద్యాలయం మిక్కిలి ఖ్యాతికెక్కింది.

## 💐💐హుయాన్‌త్సాంగ్💐💐

హర్షుని కాలంలో చైనా బౌద్ధ యాత్రికుడైన హుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని సందర్శించాడు .

Scanned with CamScanner

హర్షుడు సమర్థుడైన పాలకుడు . బౌద్ధుడైనా అన్ని మతాలను సమానంగా ఆదరించాడు . ప్రజలలో అహింసను ప్రబోధించాడు . 5 ఏళ్ళకు ఒకసారి హర్షుడు ప్రయాగలో మహామోక్ష పరిషత్ ' అనే పేరుతో ఒక మత సమావేశాన్ని జరిపి , ఆ సమావేశం చివర తన సంపదనంతా పండితులకు , బీదవారికి దానం చేసేవాడట . హర్షుడు ప్రియదర్శిని , రత్నావళి , నాగానందం అనే మూడు సంస్కృత నాటకాలను రచించాడని హుయాన్‌త్సాంగ్ తెలిపాడు .

## హర్షుని తరువాత ఉత్తర భారతదేశం - అరబ్బుల దండయాత్ర

మౌర్యవంశానికి , గుప్త వంశానికి చెందిన చక్రవర్తులు మరియు హర్షుడు మొదలగు వారంతా చిన్న చిన్న రాజ్యాలన్నిటిని జయించి ఉత్తర భారతదేశానికి ఐక్యత నిచ్చారు. హర్షిని తరువాత పాలించిన రాజ పుత్ర రాజులలో మతపరంగా , జాతిపరంగా గానీ ఐక్యతాభావం లేకపోవడం

Scanned with CamScanner

మొదలైన కారణాల వల్ల అరబ్బులు ఉత్తర భారతదేశాన్ని జయించి రాజ్యాలు స్థాపించారు. అరబ్బుల దండయాత్ర ఫలితాలు అరబ్బుల దండయాత్ర వల్ల అనేక గణిత , వైద్య గ్రంథాలను తమ భాషలోకి అనువదించుకున్నారు. అరబ్బుల ద్వారా భారతీయ సంస్కృతి యూరప్ దేశాలకు పరిచయమైంది .

## ప్రాచీన భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప విషయాలు

💎. భారతదేశం సంఖ్యామానాన్ని కనుగొన్నది . ఆర్యభట్ట సున్న ( జీరో ) ను కనిపెట్టాడు .

💎. స్థాన విలువను , దశాంశ పద్ధతిని క్రీ.పూ. 100 సం || లోనే భారతదేశంలో అభివృద్ధి చేశారు .

💎. ( పై ) విలువను మొట్టమొదటగా బోధాయనుడు కనుగొన్నాడు . పైథాగరస్ సిద్ధాంతాన్ని కూడా ఐరోపావారికంటే ముందే బోధాయనుడు కనుగొన్నాడని 1999 లో బ్రిటీష్ శాస్త్రవేత్తలు ప్రకటించారు .

Scanned with CamScanner

💎. బీజగణిత , త్రికోణమితి , కలనగణితాలకు భారతదేశమే పుట్టినిల్లు . *Quadratic Equations* ను 11 వ శతాబ్దంలో శ్రీధరాచార్యుడు అభివృద్ధి చేశాడు .
💎.గ్రీకులకు తెలిసిన అతి పెద్ద సంఖ్య ( 10 to the power of 6 ) , కాని భారతీయులకు వేదకాలంలోనే ( 10 to the power of 53 ) వరకు తెలుసు .

💎.తక్షశిల ప్రపంచంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం . ఇది క్రీ.పూ. 700 సం ॥ నాటిది . అనేక దేశాల నుండి వచ్చిన విద్యార్థులతో సహా 10,500 మంది విద్యార్థులు 60 విషయాలను అధ్యయనం చేసేవారు . ఆచార్య చాణక్యుడు ఇక్కడ ఆచార్యునిగా పనిచేసేవాడు .

💎.సంస్కృతం అన్ని యూరోపియన్ భాషలకు తల్లి . కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కు బాగా సరిపోయే భాష సంస్కృతమని 1987 లో ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రచురించింది .

💎.భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి పట్టే

Scanned with CamScanner

కాలాన్ని క్రీ.శ. 5 వ శతాబ్దంలోనే భాస్కరాచార్యుడు లెక్కించాడు . ఇది నేటి శాస్త్రవేత్తల గణనకు దాదాపుగా సరిపోతున్నది.

💎.మానవజాతికి తెలిసిన మొట్టమొదటి వైద్యశాస్త్రం ఆయుర్వేదం . దీనిని 2500 సం || లకు పూర్వమే కనుగొన్నారు . వైద్యశాస్త్ర పితామహుడు చరకుడు . ఈనాడు ఆయుర్వేదం బహుళ ప్రచారం పొందుతున్నది ,

💎.సుశ్రుతుడు శస్త్రవైద్య పితామహుడు , 2600 సం || లకు పూర్వమే కృత్రిమ అవయవాలు అమర్చాడు . విరిగిన ఎముకలకు కట్టు కట్టుట , ప్లాస్టిక్ సర్జరీ మొదలగునవి నిర్వహించేవారు . 125 రకాల శస్త్రవైద్య పరికరాలు వాడేవారు .

💎.ప్రపంచానికి యోగశాస్త్రాన్ని అందించింది . భారతదేశం .

💎. వస్త్ర పరిశ్రమలోను , లోహశాస్త్రంలోను భారతీయులు ఎంతో ముందున్నారు .

Scanned with CamScanner